
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం
27 ఏప్రిల్ 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



కలంజ్యోతి, న్యూఢిల్లీ :
పహల్గామ్ ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ప్రకంపనలు రేపుతున్నది. ఇరుదేశాల మధ్య ఇప్పటికే యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఏ క్షణంలో యుద్ధం జరుగుతుందో చెప్పలేం. అయితే తాజాగా ఓ కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. 48 గంటల్లో పాకిస్థాన్‌పై భారీ దాడి జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారత్‌కు మద్దతుగా రంగంలోకి ఇజ్రాయెల్ మొసాద్ టీం దిగినట్లు తెలుస్తోంది. అత్యాధునిక టెక్నాలజీ సాయం అందిస్తోందని.. పాకిస్థాన్‌లో భారీ విధ్వంసానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అంతేకాదు ఐరన్ డోమ్ టెక్నాలజీని సైతం భారత్‌కు అందిస్తున్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో స్పెషల్ ఆపరేషన్స్ నిర్వహించడంలో మొసాద్ టీం మంచి గుర్తింపు తెచ్చుకుంది.

# 48 గంటల్లో పాక్‌పై యుద్ధం?!

- రంగంలోకి ఇజ్రాయెల్ మొసాద్ టీమ్
- దాయాదీపై విరుచుకుపడేందుకు సిద్ధం
- ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామంటూ ఆర్మీ పోస్ట్
- రె'ఢీ' అంటున్న నేవీ



## ఇప్పటికే ట్రయల్స్ ప్రారంభం

భారత్ యుద్ధానికి దిగబోతున్నదనే సంకేతాలు దాయాదీ దేశానికి పంపింది. ఐఎన్ ఎస్ విక్రాంత్ ను సముద్ర జాలాల్లోకి దింపి ట్రయల్స్ ను కూడా మూడు రోజుల కిందటే పూర్తి చేసింది. శుక్రవారం ఆర్మీ కూడా తాము సిద్ధంగా ఉన్నామంటూ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను విడుదల చేసింది. వాయు సేన కూడా పలు మాక్ డ్రిల్స్ ను కూడా పూర్తి చేసింది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే యుద్ధానికి భారత్ సిద్ధమైనట్టు స్పష్టంగా అర్థమవుతున్నది. భారత్ ఇప్పటికే దౌత్య పరంగా కఠిన చర్యలు తీసుకోవడం, యుద్ధ వాతావరణానికి మరింత అగ్గిని రాజేసుకున్నది. దాంతో పాక్ భయంతో బిక్కుబిక్కుమంటున్నది. వారి భయం ఏస్థాయిలో ఉన్నదంటే ఆ దేశ ఆర్మీ చీఫ్ తన కుటుంబాన్ని ప్రైవేట్ జెట్‌లో విదేశాలకు పంపించేశారు. యుద్ధం జరిగితే తమకు ఓటమి ఖాయం అనే నిర్ధారణకు వచ్చినట్టు తాజా చర్యలు తెలియజేస్తున్నాయి.

## ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామంటూ ఆర్మీ పోస్ట్

మరో వైపు ఇండియన్ ఆర్మీ.. ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం అంటూ పేర్కొంటూ జవాన్లు విన్యాసం చేసే దృశ్యాలను షేర్ చేసింది. '' దేనికీ భయపడం, ఏదీ మమ్మల్ని ఆపలేదు, ఎప్పుడ సిద్ధమే అంటూ తెలిపింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరో వైపు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు తూర్పు నావికా దళం సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో విశాఖలో నేవీకి సన్‌రైజ్ ఫ్లీట్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. తూర్పు నావికాదళాధిపతి వైస్ అడ్మిరల్ పెందార్కర్ ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. సముద్రమార్గంలో పెరుగుతున్న ఉద్రిక్తతలను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచనలు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అత్యవసర పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ నౌకలు, సబ్ మెరైన్లలో పని చేస్తున్న సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు తెలుస్తోంది. మరో వైపు సముద్ర తీర ప్రాంతాల్లో భద్రతా బలగాల కదలికలపై తూర్పు నావికాదళాధిపతి (ఈఎన్ సీ) స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇక అరేబియా మహాసముద్రంలో భారత నౌకాదళం అత్యాధునిక ఎయిర్ క్రాఫ్ట్ కారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్ మోహరించడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ జగిత్యాల అర్బన్, రూరల్ మండలంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందన్నారు. రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి పి మధుసూదన్, అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# దౌల్తాబాద్ కు రేపు మంత్రులు

### హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** మండల పరిధిలోని దౌల్తాబాద్ ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 28న 'భూ భారతి'పై అవగాహన సదస్సుకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ హాజరవుతున్నట్లు హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్ తెలిపారు. శనివారం స్థానిక తహశీల్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 28న మండల కేంద్రంలోని హత్నూర అంబేద్కర్ జూనియర్ కళాశాలలో సీసీ రోడ్లు, ఆడిటోరియం భవనం ప్రారంభోత్సవం, తహసీల్దార్ నూతన భవన నిర్మాణం కోసం భూమిపూజా కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం దౌల్తాబాద్ ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో భూ భారతి రెవెన్యూ 2025 చట్టంపై మండల పరిధిలోని 33 గ్రామాలకు చెందిన 200కు పైగా రైతులు హాజరవుతారని తెలిపారు. ఈ సదస్సుకు మంత్రులతో పాటు స్థానిక ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ వల్లూరి క్రాంతి వారితోపాటు ఉన్నత అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ హైమద్ హుస్సేన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆర్మీ కదలికలను ప్రచురించొద్దు

- మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశం
- అనంత్ నాగ్ లో 175 మంది అనుమానితులు అరెస్ట్
- ఆరుగురు ఉగ్రవాదుల ఇళ్లు పేల్చివేత
- హిట్ లిస్ట్ లో 14 మంది ఉగ్రవాదులు
- ఉగ్రవాద డంప్ స్వాధీనం
- దర్యాప్తునకు సిద్ధమే : పాక్ ప్రెసిడెంట్ షాబాజ్ షరీఫ్




**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో దాయాది పాకిస్తాన్‌తో వైరం ముదురుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం చేపడుతున్న సైనిక కార్యకలాపాలు, భద్రతా బలగాల కదలికలకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారం అందించే విషయంలో అన్ని మీడియాలకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అడ్వైజరీ విడుదల చేసింది. ఈ ఆదేశాలు వార్తా సంస్థలకే కాకుండా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియా వాడుతున్న వారికి కూడా వర్తిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలను వివరించడంలో అత్యంత జాగ్రత్తగా, బాధ్యతతో నడుచుకోవాలని స్పష్టం చేసింది. సంబంధిత చట్టాలు, నిబంధనలను తప్పనిసరిగా కట్టుబడి ఉండాలని తెలిపింది. విజువల్‌స్‌కు సంబంధించి, సున్నితమైన ప్రదేశాల నుంచి లైవ్ ఇవ్వడం, సైనిక చర్యలకు చెందిన సమాచారంలో మూలాలు చెప్పాయంటూ రిపోర్ట్ ఇవ్వడాన్ని ప్రభుత్వం నిషేధించింది. సున్నితమైన చర్యల వివరాలను ముందుగా వ్యాప్తి చేయడం వల్ల ప్రమాదానికి పరోక్షంగా దోహదం చేసిన వారవుతారని, అనుకున్న పనితో పాటు దాన్ని చేపట్టిన సిబ్బంది భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ప్రభుత్వం వివరించింది. సంక్షోభ సమయాల్లో అపరిమిత మీడియా కవరేజీ వల్ల జాతీయ ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

### హిట్ లిస్ట్ లో 14 మంది వీరే..

జాకీర్ అహ్మద్ ఘని (ఎల్ ఇటీకులగాం), హరూన్ రషీద్ ఘని (హెచ్‌ఎం-అనంత్ నాగ్ ), జుబేర్ అహ్మద్ వానీ (హెచ్ ఎం-అనంత్ నాగ్ ), అద్నాన్ షఫీ (ఎల్ ఇటీ-అనంత్ నాగ్ ), ఆమిర్ అహ్మద్ దార్ (ఎల్ ఇటీ-షోపియాన్ ), షాహిద్ అహ్మద్ కుటే (ఎల్ ఇటీ-షోపియాన్ ), నసీర్ అహ్మద్ వనీ (ఎల్ ఇటీ-షోపియాన్ ), ఆసిఫ్ అహ్మద్ ఖండే (జేఇఎం-షోపియాన్ ), యావర్ అహ్మద్ భట్ (జేఇఎం-పుల్వామా), అమీర్ నజీర్ వానీ (ఎల్ ఇటీ-పుల్వామా), హారిస్ నజీర్ (ఎల్‌ఈటి-పుల్వామా), ఎహ్సాన్ అహ్మద్ షేక్ ముర్రాన్ (ఎల్ ఇటీ-సోపోర్), ఆసిఫ్ అహ్మద్ షేక్ (జెఎం-త్రాల్), ఆదిల్ అహ్మద్ (ఎల్ ఇటీ-సోపోర్). కాగా, శనివారం ఉదయం కుల్గాంలోని గిద్దర్ గ్రామంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ప్రాంతంలో భద్రతా దళాలు ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. కాల్పులు కొనసాగిస్తున్నాయి. సెడోరి నాలా అడవుల్లో ఉగ్రవాదులు దాక్కున్న స్థావరాన్ని సైన్యం ధ్వంసం చేసింది. మచ్చిల్ సెక్టార్ లోని ముష్టకాబాద్ లో పెద్ద ఆయుధ డంప్ ను భద్రతా దళాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నాయి.

### 175 మంది అనుమానితులు అరెస్ట్

భద్రతా దళాలు, పోలీసులు, అన్ని రకాల ఇంటలిజెన్స్ లు కలిసి నిర్వహిస్తున్న భారీ ఆపరేషన్ లో సత్ఫలితాలు సాధిస్తున్నారు. ఒక్క శనివారమే అనంత్ నాగ్ లో నిర్వహించిన సోదాల్లో 175 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారిస్తున్నారు. ఉగ్ర వేటకు ఇంటెన్సివ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఇందులో డ్రోన్లు, హెలికాప్టర్లు, ఆధునిక పరికరాలను ఉపయోగిస్తున్నారు. అంతేగాక ఇన్ ఫార్మర్ల వ్యవస్థను క్రియాశీలకం చేసి ఉగ్రవాదుల జాడను కనిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అనంత్ నాగ్ , పూల్వామా, కుల్గామ్, బందీపోరా తదితర ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ లను కూడా ముమ్మరం చేశారు. ఈ సోదాల్లో పెద్ద మొత్తంలో అనుమానితులు చిక్కుతుండడంతో ఏ ఒక్కరినీ వదలకుండా విచారిస్తూ వారి వివరాలను సేకరిస్తున్నారు.

### ఆరుగురు ఉగ్రవాదుల ఇళ్లు పేల్చివేత

పహల్గామ్ దాడి తరువాత కేంద్ర ప్రభుత్వం సీరియస్ యాక్షన్ కు ఆదేశించడంతో అన్ని విభాగాలు అప్రమత్తమయ్యాయి. శనివారం ఉదయం వరకు జమ్మూకశ్మీర్ లో ఆరుగురు ఉగ్రవాదుల ఇళ్లు ధ్వంసం చేశారు. ఆసిఫ్ , థోకర్ ఇళ్లను శుక్రవారం కూల్చారు. శనివారం హారీస్ అహ్మద్, జైష్ కు చెందిన అహ్సాన్ ఉల్ హక్, జకీర్ అహ్మద్ గనై, షాహిద్ అహ్మద్ కుటే ఇళ్లను కూడా ఆర్మీ పేల్చివేసింది. ఇంటలిజెన్స్ విచారణలో వీరంతా ఉగ్రవాదులకు సహాయం చేయడం, లేదా ఉగ్రవాద సంస్థల్లో ఉండడంతో ఆర్మీ ఈ చర్యలు తీసుకున్నది. దేశవ్యాప్తంగా పాక్ జాతీయులే గాకుండా, నిఘా ముమ్మరం చేయగా అనేకమంది అక్రమ వలసదారుల గుట్టురట్టవుతుంది. పరిస్థితులు సద్దుమణిగాక వీరి చొరబాట్లకు కారణమైన వారిపై కూడా మోదీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపనున్నట్లు తెలుస్తుంది. దాడి జరిగిన వెంటనే గంటలోపు టీఆర్ ఎఫ్ తామే దాడి చేసినట్లు బాధ్యత తీసుకుంది. భారత్ ప్రతీకార చర్యతో భయపడ్డ టీఆర్ ఎఫ్ ఇప్పుడు దాడిలో తమ ప్రమేయం లేదని మాట మార్చింది.

### దర్యాప్తునకు సిద్ధమే : పాక్ ప్రెసిడెంట్ షాబాజ్ షరీఫ్

ఇంకో వైపు పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. పెరుగుతున్న అంతర్జాతీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆయన శనివారం ఈ ప్రకటనను విడుదల చేసినట్లుగా తెలుస్తుంది. దాడిలో తమ ప్రమేయం లేదన్నారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఏకపక్ష నిర్ణయమన్నారు. భారత్ దాడి చేస్తే అందుకు తాము కూడా సిద్ధమేనన్నారు. మరో వైపు ఎల్ వోసీ వైపు నుంచి పాక్ వరుస కాల్పులకు పాల్పడుతుండగా భారత్ ఆర్మీ దళాలు ధీటుగా సమాధానం ఇస్తున్నాయి. కాగా నష్టానికి సంబంధించిన ఎలాంటి వివరాలు తెలియాల్సి ఉన్నది.



# రజతోత్సవానికి సిద్ధం

- ఎల్కతుర్తిలో నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- 10 లక్షల మంది జన సమీకరణపైనే నేతల దృష్టి
- 1,213 ఎకరాల్లో భారీగా ఏర్పాట్లు..
- 1059 ఎకరాల్లో పార్కింగ్
- 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం
- 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక
- 10 లక్షల వాటర్ బాటిళ్లు.. 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు
- 1100 మందికి పైగా పోలీసులతో బందోబస్తు



**కలంజ్యోతి, వరంగల్ :**
బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధమైంది. పార్టీ ఏర్పడి పాతికేళ్లు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నేడు ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది జనాలను తరలించేందుకు నేతలు ప్లాన్ చేశారు.

**1,213 ఎకరాల్లో ఏర్పాట్లు**

మొత్తం 1,213 ఎకరాల్లో ఏర్పాట్లు చేయగా, 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం నిర్మించారు. 500 మంది కూర్చునేలా ప్రధాన వేదికను సిద్ధంచేశారు. 1,059 ఎకరాల్లో పార్కింగ్ కు కేటాయించగా.. పార్కింగ్ నిర్వహణకు 2 వేల మంది వలంటీర్లను నియమించారు. సభకు వచ్చే జనం కోసం 10 లక్షల వాటర్ బాటిళ్లు. 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచారు. ఇప్పటికే కేటీఆర్, కవిత ఎంతుర్తిలోని సభా ఏర్పాట్లను పరిశీలించగా తాజాగా శనివారం హరీష్ రావు సందర్శించి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాలకు జంక్షన్ గా ఉన్న ఎల్కతుర్తి కటౌట్లు, హోర్డింగ్తో ఇప్పటికే గులాబీమయమైంది. ఇక అధినేత కేసీఆర్ ప్రసంగంపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ప్రతిపక్ష నేతగా సభా వేదిక నుంచి ఆయన చేసే ప్రసంగంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

**భారీగా పోలీస్ బందోబస్త్ ..**

ఎలుతుర్తిలో రేపు నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతో త్సవ మహా సభకు భారీగా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. 1100 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహించనున్నారు. ఇందులో ఇద్దరు డీసీపీలు, ఇద్దరు అదనపు డీసీపీలు, 5 మంది. ఏసీపీలు, 28 మంది ఇన్స్పెక్టర్లు /ఆర్.ఐలు, 66 ఎస్సైలు, 157 ఏ. ఎస్. ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు. 511 మంది కానిస్టేబుళ్ళు, 200 హోంగార్డ్స్ తోపాటు డిస్ట్రిక్ట్ గా సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.



# చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** రాజకీయాలు, సిద్ధాంతాలు పక్కనపెట్టి, 60 ఏండ్ల తెలంగాణ కలని సాకారం చేసిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివెళదాం.. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీ అన్ని సందర్భాల్లో తెలంగాణ ప్రజలకు గుండె ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 24 ఏళ్లపాటు ఎన్నో పోరాటాలు చేసి స్వరాష్ట్రం సాధించి ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 25వ వార్షికోత్సవంలో అడుగు పెడుతున్న సందర్భంగా నేడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఆదివారం గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ వార్డుల్లో పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ గులాబీ జెండాలు ఎగురవేసి వరంగల్ బయలుదేరాలని సూచించారు. ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు కేసీఆర్ మహాసభ ప్రాంగణానికి చేరుకుంటారన్నారు. సాయంత్రం 5.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని వివరించారు. ఈ సమయం కంటే ముందుగానే ఇక్కడికి చేరుకోవాలి సూచించారు.

# ముష్కరులదాడిపై గర్జించిన మానాల గ్రామస్థులు



**కలంజ్యోతి, రుద్రంగి :** తెల్లటి అందమైన మంచు దుప్పటి కప్పుకునే కశ్మీర్లో ఎర్రటి నెత్తురు పారింది.. అత్యంత పాశవికంగా దేశ అమాయక ప్రజలపై బుల్లెట్లు వర్షం కురిపించి 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ముష్కరుల దాడిపై రుద్రంగి మండలం మానాల గ్రామ ప్రజలు, యువకులు గర్జించారు. జమ్మూ కశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా మానాల గ్రామంలో గ్రామ ప్రజలు, యువకుల అధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గ్రామ యువకులు హాజరై ర్యాలీకి సంఘీభావం తెలిపారు. గ్రామంలోని నంది బస్టాండ్ నుంచి ప్రారంభించి స్థూపం బస్టాండ్, గాంధీవాడ, ఎస్సీ కాలనీతో పాటు గ్రామంలోని ప్రధాన వీధులు గుండా ఉగ్రవాద చర్యలను వ్యతిరేకంగా నినాదాలతో కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. దేశ అమాయక ప్రజలపై ఉగ్రవాద దాడీ, అత్యంత హేయమైన చర్య అని, దీనిని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. భారతదేశ జనమత్యాన్ని చాటాల్సిన అవసరం ఉందన్నారు. భారత ప్రభుత్వం ఉగ్రదాడిలో పాల్గొని అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న వారిని అతి త్వరలోనే మట్టి కరిపించాలన్నారు. ఈ ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభ



**కలంజ్యోతి, నర్సాపూర్ :** నేడు జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సాపూర్ నియోజకవర్గంలో మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని నర్సాపురం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు లేనిపోని హామీలు ఇచ్చి గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఏ ఒక హామీ నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారం కోల్పోతుందని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ఆమె తెలిపారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేని ఆమె తెలిపారు.



## మహిళా సంఘాలకు పెద్దపీట

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** మహిళా సంఘాల సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా అన్ని పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో ప్రభుత్వ పాఠశాలల్లో డ్రెసులు కుట్టే బాధ్యతలు మహిళా సంఘాలకే ఇవ్వడం ఆనందదాయకమని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పలు సంక్షేమ పథకాలు అందిస్తు వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు ఇవ్వడం, సోలార్ ప్లాంట్ల ఏర్పటు, వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా బ్యాంక్ లింకేజి ఋణాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్ చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతలు మహిళా సంఘాలకే ఇచ్చి వారిని ఆర్థికంగా ఎదిగేలా చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఏపీఎం వి.గంగాధర్, సీసీలు పి.గంగారం, బి.రవీందర్, బి.మరియా, పి.విద్యాసాగర్, జి.శ్రీనివాస్, రూరల్, అర్బన్ మండలాల సమాఖ్య అధ్యక్షురాల్లు మారు. సత్తవ్వ, దేశవేని.గంగజాల, అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, వీఓఏలు, సిబ్బంది తదితరులున్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట గ్రామంలో గల శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. డి వాటరింగ్ ప్రక్రియ, టీబీఎం శిథిలాల తొలగింపు, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. సాంకేతిక కమిటీ సూచనలు మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్డఆర్ఎఫ్, ఆర్మీ, సహాయక బృందాలు తప్ప మిగిలిన అన్ని సహాయక బృందాలు, సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు సహాయక చర్యలు చేపడుతున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నెత్తుటి మడుగులో కర్రెగుట్ట

### 38 మంది మావోలు మృతి


- కర్రెగుట్టపై కొనసాగుతున్న బాంబుల వర్షం
- హెలికాప్టర్లతో భద్రతా బలగాల కాల్పులు
- కాల్పులపై పౌరహక్కుల సంఘాల ఆగ్రహం
- హనుమకొండలో పౌరహక్కుల సంఘాల అత్యవసర భేటీ
- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్



**రాయ్ పూర్ :** తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దు లోని కర్రెగుట్ట నెత్తుటి మడుగులో తడిసిపోయింది. శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఎదురుకాల్పుల్లో ఓ జావాన్ కు గాయాలయ్యాయి. ప్రస్తుతం కర్రెగుట్టల్లో కాల్పులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ కగార్ లో భాగంగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం భీతావాహంగా మారింది. కర్రెగుట్టలే టార్గెట్‌గా భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. భద్రతాబలగాలు బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. దాంతో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. తెలంగాణ పోలీసుల ప్రత్యేక బలగాలు (గ్రేహౌండ్స్), కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్ ), ఛత్తీస్‌గఢ్ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో 10వేల మంది ఈ ఆపరేషన్ లో పాల్గొంటున్నట్లు తెలుస్తుంది.

**మావోల నిర్మూలకు చర్యలు**

మావోయిస్టు పార్టీ నిర్మూలనే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ తో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అంతా వార్‌జోన్ గా మారింది. మావోయిస్టుల అగ్రనేతలే టార్గెట్‌గా సాగుతున్న ఆపరేషన్ కర్రెగుట్టల్లో ఐదు రోజులుగా పెద్ద ఎత్తున కూంబింగ్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున మావోయిస్టులు హతమయ్యే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. కర్రెగుట్ట ప్రాంతం మావోలకు కంచుకోటగా ఉంది. ఇది గమనించిన ఇంటలిజెన్స్ భద్రతా వర్గాలు ఇక్కడే కీలకమైన ఆపరేషన్ ను చేపట్టాలని నిర్ణయించాయి. 145 కి.మీ. విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పది వేల మంది భద్రతా బలగాలు మోహరించారు. గత ఐదు రోజులుగా గుట్టల్లో ఉన్న మావోయిస్టులకు నీరు, ఆహార పదార్థాలు అందక భద్రతా దళాల దిగ్బంధనంలో చిక్కుకున్నారు. మావోయిస్టు సుప్రీం కమాండర్ హిడ్మాతో పాటు వేలాది మంది మావోయిస్టులు ఉన్నట్లు భద్రతాబలగాలు గుర్తించాయి. వారే లక్ష్యంగా ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ములుగు జిల్లా సరిహద్దు నుంచి ఛత్తీస్‌గఢ్ - బీజాపూర్ జిల్లా వరకు మహారాష్ట్రలో గడ్చిరోలి ప్రాంతంలో ఉన్న నదుల నుంచి మావోయిస్టులు తప్పించుకోకుండా మూడు వైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. గత కొద్ది రోజులుగా కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. అధునాత ఆయుధాలతో శాటి లైట్స్, డ్రోన్స్ ను ఉపయోగిస్తూ మావోయిస్టులపై ఆకాశం నుంచి బాంబుల వర్షం కురిపిస్తున్నారు. ఈ భీకరమైన దాడులు, కాల్పుల్లో ఇప్పటి వరకు 38 మంది మావోయిస్టుల చనిపోయినట్లు సమచారం.



**పౌరహక్కుల సంఘం ఆగ్రహం**

కాగా ఈ ఎన్ కౌంటర్ పై ప్రజాస్వామ్య వాదులు, పౌరహక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కర్రెగుట్టల నుంచి భద్రతాబలగాలు వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశాయి. దేశం నడిబొడ్డున పౌరులపై యుద్ధమేనని ప్రకటించాయి. ఇప్పటికైనా శాంతి చర్చలు జరపాలంటూ భారత్ బచావో పేరుతో ఓ లేఖను కూడా విడుదల చేశారు. అలాగే మావోయిస్టుల కేంద్ర కమిటీ కూడా పలు మార్లు లేఖలు విడుదల చేసింది. చర్చలకు తాము సిద్ధమంటూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నుంచి కిందిస్థాయి దళాల వరకు వినతి చేసినా అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ స్పందించని పరిస్థితితో ఇక నక్సల్స్ ను తుదముట్టించాలనే సంకల్పంతో కనిపిస్తుందనే ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు బాటలు వేయాలని పౌరహక్కుల సంఘాలు డిమాండ చేస్తున్నాయి.

**కూంబింగ్ నిలిపివేయాలి: కూనంనేని సాంబశివరావు**

కర్రెగుట్టల్లో నిర్వహిస్తున్న కూంబింగ్ ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే ప్రతిపాదిస్తున్నప్పటికీ కూంబింగ్ నిర్వహించడం ఎంత మేర సమంజసం కాదన్నారు. మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టుముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణహోమం చేయడం సరైన చర్య కాదన్నారు. అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు.

కలంజ్యోతి 5
ఆదివారం 27.04.2025 General News

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**కలంజ్యోతి, జగిత్యాల :** అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో డీఎంఎఫ్టీ నిధులు రూ.4 లక్షలతో గౌడ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి, ఈత మొక్కలు నాటారు. అనంత రం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో చల్గల్ గ్రామానికి చెందిన 45 మంది కల్లుగీత కార్మికులకు 100 శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల ను జగిత్యాల శాసనసభ్యులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత, సీఐ సర్వేశ్వర రావ్, ఎస్సై రాజేందర్, ఏఈ రాజా మల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు కొలుమూరి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎల్లారెడ్డి, సంఘం అధ్యక్షులు అబ్బూరి మల్లేశం, సీనియర్ నాయకులు బాల ముకుందం, గడ్డం నారాయణరెడ్డి, పెండెం రాములు, గడ్డం గంగారెడ్డి, పులిశెట్టి శ్రీనివాస్, పుదరి శ్రీనివాస్, పోచమల్లు గౌడ్, తిరుపతి, మహేష్, వెంకటేష్, భీమ్, యల మహేష్, వేణు, రంజిత్, వినోద్, కిషోర్, రాజేష్, రాజు, శరత్ రావు, ములసపు మహేష్, గిరి, రవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసన..

# మృతులకు సంతాపం

**కలంజ్యోతి, మల్యాల :** పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన హిందూ యాత్రికుల ఆత్మకు శాంతి చేకూరాలని మల్యాల మండల కేంద్రం లోని అంగడి బజార్ లో శనివారం సాయంత్రం మండల యువజన కాంగ్రెస్ నాయకులు శనిగరపు తిరుపతి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా మృతులకు రెండు నిముషాలు మౌనం పాటిస్తూ, కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శనిగరపు తిరుపతి, దారం ఆదిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాలే శ్రీనివాస్, కోరేపు వెంకటేష్, కటుకం వినయ్, తాళ్ల హరినాథ్, దూడం రామాంజనేయులు, బట్టు పవన్, ఇమామ్, బేతి లక్ష్మీనారాయణ , కొండబత్తిని అనిల్ కుమార్, సల్మాన్, కరీం, హైమద్, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి

# మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పీఏ పెద్దూరి శ్రీనివాస్ తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. దీంతో శ్రీనివాస్ ను కుటుంబాన్ని పరామర్శించేందు కందికట్కూర్ గ్రామంలోని శ్రీనివాస్ నివాసానికి కొప్పుల వెళ్లారు. బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణురావు, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తూటి పర్శారం, గ్రామశాఖ అధ్యక్షుడు ర్యాగళ్ళ శ్రీనివాస్, నాయకులు పొన్నం శేఖర్, దొమ్మటి మహేష్, చెక్కిళ్ల ఎల్లయ్య, దొమ్మటి శ్రీనివాస్, సావనపెల్లి పర్శారం, న్యాత చంద్రయ్య జనగం జీవన్, నర్సయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో పోటెత్తిన భక్తజనం

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు, దీక్షస్వాములు వేలాదిగా తరలిరావడంతో భక్తుల రద్దీ పెరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ధర్మాదర్శనంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.





## అనుమతి ఒకచోట..

# ఎత్తేది మరోచోట

### అబాసుపాలవుతున్న 'మన ఇసుక – మన పాలసీ'

**కలంజ్యోతి, నాగారం :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మన ఇసుక-మన పాలసీ' ఇసుక రిచ్ అనుమతులు ఒకచోట ఇస్తే.. మరో చోట ఇసుక ఎందుకు ఎత్తుతున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో 'మన ఇసుక-మన పాలసీ' ఇసుక రిచ్ కు అనుమతి ఇచ్చింది. ఇసుక రిచ్ నిర్వహణకు ప్రత్యేకంగా సాండ్ రిచ్ ఆఫీసర్లను నియమించి ఇసుక పాలసీలో అవకతవకలు జరగకుండా చూసుకునే బాధ్యతను వారికి అప్పజెప్పింది. కానీ అక్కడ విధి నిర్వహణలో ఉన్న ఎస్ఆర్ఓ మాత్రం అవేమి తమకు పట్టినట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో అనుమతులుంటే నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం శివారులో ఇసుక ఎత్తడం ఏమిటని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత జిల్లా అధికారుల స్పందించి రీచ్ లో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని చిన్నచింతకుంట వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైక్ లు ఢీకొని ఒక వాహనంపై ఉన్న ముగ్గురు రోడ్డుపై పడడంతో వెనకు నుంచి వచ్చిన లారీ వారిపై నుంచి వెళ్లింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు కౌడిపల్లి మండలం వెంకట్రావుపేటకు చెందిన వారిగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు నర్సాపూర్ పోలీసులు ఘటన చేరుకొని విచారణ చేపట్టారు.




# పహల్గాంలో జరిగిన

# ఉగ్రదాడికి నిరసన వ్యక్తం

### కొండగట్టు ఆలయ ఈవో, అర్చకులు

**కలంజ్యోతి, మల్యాల :** ఉగ్రవాదం సమూలంగా నశించి మన దేశం, దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, శత్రు దేశాలకు సద్బుద్ధి కలగాలని, హిందువులందరూ ఐక్యంగా ఉండాలని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థాన ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్ రావు , స్థానిక ప్రధాన అర్చకులు, అర్చకులు జితేందర్, చిరంజీవి, కపిందర్, లక్ష్మణ్, అనిల్, పవన్, పర్యవేక్షకులు సునీల్, హరిహరనాథ్, అశోక్ కుమార్, సుధాకర్, శ్రీనివాస్, అన్ని విభాగాల ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

Cinema కలంజ్యోతి
ఆదివారం 27.04.2025



# ప్రతి వ్యాయామాన్ని ఫ్యాషన్‌గా చేయండి

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన 'లైగర్' మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ అనన్య పాండే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ చిత్రం అనుకున్నంతగా విజయం సాధించలేదు. దాంతో టాలీవుడ్‌కి గుడ్ బై చెప్పేసి బాలీవుడ్‌కి చెక్కేసింది. అక్కడ అడపా దడపా సినిమాలు చేస్తూ హీరోయిన్‌గా రాణిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ అందాలతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా అనన్య పాండే తన ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో పర్పుల్ కలర్ జిమ్ వేర్‌లో దర్శనమిచ్చింది. అలాగే కొన్ని క్యూట్ స్టైల్‌తో ఫొటోలకు స్టిల్స్ ఇచ్చింది. ఇక వాటిని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తూ.. 'స్కెచర్స్ నుండి వచ్చిన ఈ బాంబ్ దుస్తులలో ప్రశాంతంగా ఉండలేక పోతున్నాను.. ప్రతి వ్యాయామాన్ని ఫ్యాషన్‌గా చేయండి' అనే క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది.ఇక దీన్ని చూసిన నెటిజన్లు ఈ అవుట్ ఫిట్‌లో గార్జియస్‌గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.